


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం । 10 । మార్చి । 2026 । పేజీలు: 08


# నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి

**ప్రజావాణికి 119 దరఖాస్తులు**

**పెండింగ్ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి ఎంతో నమ్మకంతో వారి సమస్యల పరిష్కారం కొరకు ఆశతో వస్తారని వారి ఫిర్యాదులను పరిశీలించి తగు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధి కారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 119 పిర్యాదులు ..మిగతా 2లో



# పల్లెల ప్రగతికి కృషి

**పేదోడి ఆత్మగౌరవం ఇళ్లు**

**3500 ఇళ్ళు ఇచ్చాం**

**ఇంకా 2500 ఇళ్లకు శ్రీకారం**

**శెట్టిపాలెంలో ఇందిరమ్మ ఇళ్ళు, సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**వేములపల్లి/మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామన్నారు. అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు ..మిగతా 2లో





# పేదలకు మెరుగైన వైద్య సేవలు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తగిన ప్రాధాన్యతను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ..మిగతా 2లో

# శాఖల వారీగా సమీక్షించి చర్యలు

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ..మిగతా 2లో



# దూలపల్లిలో అక్రమ నిర్మాణాలపై కొరడా

**నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా షెడ్లు, అక్రమ నిర్మాణాలు**

**అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు**

**కొంపల్లి డిప్యూటీ కమీషనర్ ఎన్.కృష్ణారెడ్డి**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కొంపల్లి సర్కిల్--56లో అక్రమంగా నిర్మించిన షెడ్లపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. కొంపల్లి ..మిగతా 2లో

## పల్లెల ప్రగతికి కృషి




మొదటి పేజీ తరువాయి...
200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వదించారన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాఖల వారీగా సమీక్షించి చర్యలు



మొదటి పేజీ తరువాయి...
వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తుపై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్ లో ఉంచవద్దన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దూలపల్లిలో అక్రమ నిర్మాణాలపై కొరడా



మొదటి పేజీ తరువాయి...
దూలపల్లి ప్రాంతాలలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ షెడ్లను అధికారులు గుర్తించి వాటిని కూల్చివేశారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, అనుమతి లేకుండా నిర్మించిన షెడ్లను గుర్తించారు. అనంతరం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ షెడ్లను జెసిబి సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎలాంటి షెడ్లు లేదా నిర్మాణాలు చేపట్టరాదని ప్రజలకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నిర్ణీత వ్యవధిలో పరిష్కరించాలి



మొదటి పేజీ తరువాయి...
స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం
అధికారుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలా కాకుండా ఒక శాఖ నుండి మరొక శాఖకు అర్థం లేకుండా దరఖాస్తులను పంపించడం సరైన పద్ధతి కాదని ఆమె స్పష్టం చేశారు.
ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, గనుల శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివరణ కోరారు. వచ్చే వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి



వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.
అనంతరం 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు.
ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షిస్తారని, పంచాయతీ స్థాయిలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. నూతన జిల్లా కలెక్టర్ ను జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు జగపతి రావు, ఎం. బాలయ్య, అశోక్ కుమార్, నాగభూషణం, కోటి రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియలను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలగుచ్చాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జడ్.పి.సి. ఈ .ఓ ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు



మొదటి పేజీ తరువాయి...
నియోజక వర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శంకర్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ శాంత చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాలా శ్రవణ్ రెడ్డి కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, డిప్యూటీ డిఎంఎన్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి కేశంపేట డాక్టర్ నికిత హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు ఎంఎల్ హెచ్ పి వైద్యాధికారులు, ఎం పి హెచ్ ఈవోలు హెల్త్ సూపర్వైజర్లు స్టాఫ్ నర్సులు మహిళా ఆరోగ్య కార్యకర్తలు రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ ఎల్ డి కంప్యూటర్ మరియు ఆశ తదితర కార్యకర్తలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం విద్యా వైద్యానికి రాష్ట్రంలో పెద్దపీట వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ప్రత్యేకత కలిగిన వైద్యులు డాక్టర్ అమృత మహిళలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా డాక్టర్ ఆరిఫ్ఖాన్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఉమామహేశ్వరి కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుష్మా శ్రీ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ ప్రతిభ దంత వైద్య నిపుణురాలు, డాక్టర్ వీరప్రసాద్ జనరల్ మెడిసిన్ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఈ మెగా క్యాంపులో నిరుపేదలను పరీక్షించి మందులను అందజేశారు. మొత్తం 60 రకాల పరీక్షలను ఇందులో నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. గర్భవతులకు చిన్న పిల్లలకు దంత సమస్యలకు కంటి చూపుకు ఇతర వ్యాధులకు మోకాళ్ల నొప్పులకు కీళ్ల నొప్పులకు బిపి షుగర్ దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన సిబ్బందిని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు.

## నాగర్ కర్నూల్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం

# నాణ్యతపై కలెక్టర్ ఆగ్రహం

### ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీస్ జారీ

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ అమలు విధానంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఆ రోజు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ మధ్యాహ్న భోజన మార్గదర్శకాల ప్రకారం మెనూలో భాగంగా విద్యార్థులకు కిచిడీ, గుడ్డు, మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ ఇవ్వాల్సి ఉంది. అయితే పాఠశాలలో ఈరోజు మాత్రం విద్యార్థులకు వైట్ రైస్, గుడ్డు, సాంబార్ మాత్రమే వడ్డిస్తున్నట్లు కలెక్టర్ గమనించారు. నిర్ణయించిన కామన్ డైట్ మెనూను ఎందుకు పాటించలేదని పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు.

అదేవిధంగా విద్యార్థులకు వడ్డించిన అన్నం, సాంబార్ నాణ్యత సరిగా లేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

అన్నం సరిగా వండకపోవడం, సాంబార్ పసుపు నీళ్ల లాగా నాణ్యత కూడా బాగోలేదని గుర్తించిన కలెక్టర్ పాఠశాల హెడ్‌మాస్టర్ భాస్కర్ రెడ్డి మరియు వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ పిల్లలకు ఇలాగే భోజనం పెడుతున్నారా? అన్నం ఎలా ఉంటుందో కూడా తెలియదా? అంటూ ఉపాధ్యాయులను కలెక్టర్ మందలించారు.

జిల్లాలోని తను అనేక పాఠశాలల్లో తాను మధ్యాహ్న భోజనం చేసి పరిశీలించినప్పటికీ, ఇంత నాసిరకం భోజనం ఎక్కడా తినలేదని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కానీ ఇలాంటి నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఎందుకు మిమ్మల్ని విధుల నుండి సస్పెండ్ చేయరాదని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయురాలని ప్రశ్నించారు.

విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందేలా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

రోజువారీ కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని, మధ్యాహ్న భోజన వంట ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించాలని హెడ్‌మాస్టర్‌కు ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల హెడ్‌మాస్టర్ భాస్కర్ రెడ్డి మరియు ఫుడ్ చెకింగ్ టీచర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ కు ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఇద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని సూచించారు.

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని కచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన మరియు పౌష్టికాహారం అందేలా అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అమలయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.


అంతకుముందు 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ...., పదవ తరగతి పరీక్షలకు కేవలం నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని ఈ నెల రోజులు సమయాన్ని వృధా చేయకుండా ప్రతి పరీక్షకు భయం లేకుండా హాజరై మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

రానున్న పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులపై కలెక్టర్ ఆరా తీశారు.

ఈ విద్యా సంవత్సరం 128 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వివరించారు.

పదో తరగతి విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులను ఇప్పటివరకు ఎందుకు అందించలేదని కలెక్టర్ ప్రశ్నించారు.

జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ బాదాం రమేష్, నాగర్ కర్నూల్ ఆర్డిఓ సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శన

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మూడో రోజు సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్నాం వివిధ రకాల ప్రత్యేక విభాగాలను సందర్శించి రోగుల వివరా(లు అడిగి తెలుసుకున్నారు.

ఈ వైద్య శిబిరానికి ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాల పారిశుధ్యం( గురించి తనిఖీ చేశారు.ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తమ సొంత ఇంటి లాగా చూసుకోవాలని అక్కడున్న వైద్యులకు తెలియజేశారు



ఈ వేసవి కాలంలో ఆసుపత్రిలో రోగుల(కు తగిన నీటి సౌకర్యం అందించాలన్నారు

ప్రతి గ్రామపంచాయతీలో అంగన్వాడి సెంటర్ లో డీలర్ షాపు వద్ద సబ్ సెంటర్లో వైరస్ కార్నర్ లేదా వారి ప్యాకెట్లు( అందుబాటులో ఉంచాలి అని వైద్యులకు తెలియజేశారు.జిల్లాలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రజలు అధిక మొత్తంలో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి సహకరించగలరని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ కోరారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ తో పాటు జిల్లా వ్యాధి నిరోధక నిర్మూలనాధికారి డాక్టర్ సురేష్ బాబు ఎన్సీడీ ప్రో3గ్రామ్ ఆఫీసర్ కృష్ణమోహన్ సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య నిపుణులు సి హెచ్ సి వైద్యులు మరియు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు

## కుసుమ రాజమౌళికి జిల్లా యంత్రాంగం నివాళులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రామ పాలనలో విశిష్ట సేవలు అందించిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కుసుమ రాజమౌళి కి వరంగల్ జిల్లా యంత్రాంగం తరఫున సోమవారం నివాళు లు అర్పించారు. జిల్లా పరిపాలన తరఫున అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి సేవలను స్మరించుకున్నారు.

గ్రామాభివృద్ధి సుస్థిర గ్రామ పాలనలో కుసుమ రాజమౌళి చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం పరిశుభ్రత, ప్రజా భాగస్వామ్యం, సమగ్ర అభివృద్ధిలో దేశవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా యంత్రాంగం అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** సోమవారం నాడు 99 రోజుల కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా 24వ డివిజన్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని ఆ డివిజన్ లోని సమస్యలను ప్రజలని అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 24వ కార్పొరేటర్ జి జి.రాధ గోవర్ధన్ గౌడ్, మరియు 48 వ కార్పొరేటర్ కిషన్ నాయక్, మరియు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన రన్



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశంతో సోమవారం పోచమ్మ మైదాన్ జంక్షన్ నుంచి హనుమకొండ వెయ్యిస్థంభాల గుడి వరకు జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్ ర్యాలీలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్లు డా. సత్య శారద, చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు, బస్వరాజు కుమారస్వామి,సురేష్ జోషి, శిబారాణి. అధికారులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## వెల్‌నెస్ సెంటర్లో రోగుల అవస్థలు

**తీవ్రమైన మందుల కొరత అధికారుల నిర్లక్ష్యం..**

**పేరుకే స్పెషల్ సేవలు గంటల కొద్దీ నిరీక్షణే..**



**సిద్దిపేట, జిల్లా అక్షిత ప్రతినిధి ;** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న వెల్‌నెస్ సెంటర్ ప్రస్తుతం తీవ్రమైన సిబ్బంది మరియు మందుల కొరతతో కొట్టుమిట్టాడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రం, సరైన సేవలు అందక రోగుల పాలిట శాపంగా మారింది. వెల్‌నెస్ సెంటర్లలోని పలు విభాగాల్లో డాక్టర్ల కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా డెంటల్ విభాగంలో డాక్టర్ లేరనే బోర్డులు కనిపిస్తున్నప్పటికీ, ఇతర స్పెషలిస్ట్ డాక్టర్ల కుర్చీలు కూడా ఖాళీగానే ఉంటున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా ఇక్కడ మందుల సరఫరా తక్కువగా ఉంది అని రోగులు వాపోతున్నారు. ప్రాథమిక చికిత్సకు అవసరమైన టాబ్లెట్లు, ఇంజక్షన్లు కూడా అందుబాటులో లేకపోవడంతో, ఉద్యోగులు మరియు పెన్షనర్లు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. స్పెషల్ డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో, దూర ప్రాంతాల నుండి వచ్చే వృద్ధ పెన్షనర్లు మరియు ప్రభుత్వ ఉద్యోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు కాసినా, కనీస వైద్య సలహా కూడా దొరకని పరిస్థితి జిల్లా కేంద్రంలో నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినా, ఇక్కడ ల్యాబ్ టెస్టుల నిర్వహణ కూడా అంతంత మాత్రంగానే సాగుతోంది. అత్యున్నత స్థాయి వైద్యం అందుతుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగులుతోంది వాపోతున్నారు, గతంలో ఉన్నత అధికారులు మరియు మంత్రులు పర్యటించి హెచ్చరించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు రాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా వైద్య అధికారులు స్పందించి డాక్టర్లను నియమించాలని, మందుల కొరత తీర్చాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఎన్నికలలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్ర పర్చిన గోదాశీ వద్ద పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈ. వి.యం. బద్ర పర్చిన గోదాంను అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డెవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతు గోదాం వద్ద 24గంటల పాటు పోలీస్ బందోబస్తు కల్పించడం జరుగుతుందని 24గంటల పాటు సి సి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం అధికారులు శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అవుసలికుంటలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం విజయవంతం

**డాక్టర్ జయచంద్ర ప్రసాద్**



**అచంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అవుసలికుంట గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబడిపల్లి లింగాల మండలం ఆధ్వర్యంలో అవు సలికుంట గ్రామంలో డాక్టర్ జయచంద్ర ప్రసాద్ యాదవ్ నేతృత్వంలో గ్రామ పెద్దలు రంగినేని శ్రీనివాసరావు గారి సూచనల మేరకు గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో( గ్రామ సచివాలయం) ప్రత్యేక టీబీ వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం ముఖ్య ఉద్దేశం వల్లరబుల్ పాపులేషన్ ,ధూమ, మద్యపానం సేవించేవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, బిపి, ధీర్గ కాలిక వ్యాధిగ్రస్తులు లలో రెండు వారాలకు మించి ఏడతెరిపి లేని దగ్గు, ఛాతిలో నొప్పి,సాయంత్రం వేళల్లో జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్న వారికి ఎస్బిఐ ఫౌండేషన్ భవిష్య భారత్ సంస్థ వారిచే 150 మందికి పరీక్షలు నిర్వహించి ఎక్స్రే లు తీయగ 10 క్షయ వ్యాధి అనుమానితులుగా గుర్తించి వ్యాధి నిర్ధారణ కొరకు తేమడ పరీక్ష శాంపిల్ ను సేకరించి నాగర్ కర్నూల్ సి బి నాట్ ల్యాబ్ కు పంపించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, డిప్యూటీ సర్పంచ్ చాపల మధ క్షయ పర్యవేక్షకులు ఎండి ఆరిఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, వార్డ్ సభ్యులు శాంతి, గౌతమ్ కుమార్, మషన్న,ఫీల్డ్ అసిస్టెంట్ జి మల్లేష్, కోడావత్ స్వామి, సింగల్ విండో మాజి చైర్మన్ హనుమంత్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పి లు శిరీష, మానస, సూపర్వైజర్ లక్ష్మమ్మ , హెల్త్ అసిస్టెంట్లు మల్లేష్, రామచందర్, ఏఎన్ఎం పద్మ, ప్రభావతి, తధితరులు పాల్గొనారు.

## ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రజా వాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం.డెవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజా వాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. వాంకిడి మండలశీలోని జైత్ పూర్ గ్రామానికి చెందిన కోట సరిత తనకు దివ్యాంగ పించను మంజూరి కొరకు ధరఖాస్తు సమర్పించినారు. రెబ్బెన మండలం వశీకులం గ్రామానికి చెందిన జక్కుల శంకరమ్మ తనకు ఏదైనా ఉపాది కల్పించాలని , ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామానికి చెందిన యటకారి మల్లేష్ పత్తి పంట నష్ట పోయీనందున పరిహారము ఇప్పించుట గురించి, సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన మహోల్కార్ రవి తాను ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్నందున లావుని పట్టా మంజూరి గురించి, పెంచికల పేట్ మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ దుర్గం పోషన్న తమ గ్రామములో త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని, జైనూర్ మండలం అశపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ హరి తన వ్యవసాయ చేనులో గల సాగు నీటి బావి కూలిపోయినందున మరమ్మత్తు చేయడానికి నిధులు మంజూరు చేయాలని, ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన కోలే భిక్కాజి తనకు ఇతర డాటా ఎంట్రి ఆపరేటర్లకు ప్రభుత్వం చేపట్టిన కుల ఘనన సర్వే వివరాలను ఆన్లైన్ చేసిన డబ్బులు చెల్లించాలని దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్ టి మండలం జైభీం నగర్ కు చెందిన డోశీగ్రి తులసిరాం తమ తండ్రి గారి నుండి వారసత్వంగా వస్తున్న భూమిని పట్టా చేయుట గురించి దరఖాస్తు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పి.వి. వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధుల నివారణ కోసం 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు ఉచితంగా ఇవ్వడానికి నిర్ణయించుకున్న హెచ్ పి.వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్ జిల్లా వైద్యాధికారి సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. 9 నుండి 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని దీంతో గర్భాశయ క్యాన్సర్ ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆస్పత్రి మహిళా సిబ్బంది కలెక్టర్ ను మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

**టి.హబ్ మేనేజరు పై ఆగ్రహం.....**

జిల్లా కేంద్రంలోని టి హబ్ మేనేజర్ విదులకు గైర్హాజరు అవుతున్నాడని ఆస్పత్రిహాసూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయనను విదుల నుండి సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో దత్తారావ, డిడబ్లూవో భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం లతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 44 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

అదేవిధంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అందరూ పరిసరాల పరిశుభ్రత పై పనిచేయాలని సూచించారు. అంతేకాకుండా ఆయా కార్యాలయాల్లో ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని, పెండింగ్ ఫైల్స్ ఏవైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశుభ్రత--పరిశుద్ధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. కార్యక్రమానికి నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదాం రమేష్ లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా చీపురు పట్టి పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగిస్తూ శుభ్రత పనులు చేశారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని అన్నారు.

పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావాలని చెప్పారు.

పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది తరచుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు.

అలాగే పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన కలెక్టర్, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిధుల ద్వారా ఈ కిచెన్ షెడ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడానికి అవసరమైన అనుమతులు అందించాలని డిఆర్డిఓకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ఈ కిచెన్ షెడ్ త్వరగా పూర్తి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యనుపెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం



**గద్వాల, అక్షిత ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 96 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎస్సీ వర్గానికి ఇవ్వాలని డిమాండ్

**కష్టకాలంలో పార్టీని నెల పెట్టిన నాయకులను గుర్తించాలని సూచనలు**

**గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కోసం పనిచేసిన వారికి బాధ్యతలు ఇవ్వాలి**

**ఇటీవల పార్టీలో చేరిన వారికి పదవులు ఇవ్వకూడదని కార్యకర్తల స్పష్టం**

**డబ్బు ప్రభావంతో పదవులు పొందే ప్రయత్నాలను వ్యతిరేకించి అరికట్టాలి**

**ఎమ్మెల్యే మందుల సామేలు డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి**



**నాగారం అక్షిత న్యూస్ :** తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలో సీనియర్లకు, ఎస్సీ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు విశ్వనీయ సమాచారం. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో త్వరలో జరగనున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికలు పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాలని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిష్టానాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కష్ట కాలాల్లో కూడా పార్టీని విడిచిపెట్టకుండా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీని బలవపీతం చేసిన నాయకులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అభిప్రాయాలు తెలుపుతున్నారు. పార్టీలో ఇటీవల చేరిన వ్యక్తులకు లేదా డబ్బు ప్రభావంతో పదవులు పొందేందుకు ప్రయత్నించే వారికి బాధ్యతలు ఇవ్వడం వల్ల కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని తమ అభిప్రాయాలను తెలుపుతున్నట్లు సమాచారం. నిజంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు పదవులు ఇవ్వడం ద్వారా కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందని, పార్టీ బలోపేతానికి ఇది ఎంతో దోహదం చేస్తుందని పేర్కొంటున్నారు. అలాగే తుంగతుర్తి మండల కేంద్రం నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఇవ్వలేదని కార్యకర్తలు అధిష్టానానికి గుర్తు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సమానత్వం, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ముందుకు తీసుకెళ్తూ వస్తున్న నేపథ్యంలో ఈసారి తప్పనిసరిగా ఎస్సీ వర్గానికి చెందిన అర్హతగల నాయకుడికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎస్సీ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు అధిష్టానాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి, హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆ ఆలోచనలను కార్యరూపం దాల్చేలా తుంగతుర్తి మండల అధ్యక్ష పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించడం ద్వారా సామాజిక న్యాయం ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఈ విషయంపై తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న లు ఒకసారి ఆలోచించి, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడి పనిచేసిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒక సమర్థ నాయకుడికి తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు విశ్వవినీయ సమాచారం. తుంగతుర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలంటే కార్యకర్తల భావోద్వేగాలను గౌరవిస్తూ, సామాజిక న్యాయం ప్రతిబింబించే విధంగా నిర్ణయం తీసుకోవాలని స్థానిక కార్యకర్తల, నాయకుల విజ్ఞప్తులు, పైరవీల జోరు కొనసాగిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు వేతనాలు వెంటనే ఇవ్వాలి

**గద్వాల జిల్లా సిఐటియు అధ్యక్షుడు ఉప్పేర నరసింహా**



**గద్వాల, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీప ర్లకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యంలో ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో పనిచేస్తున్న స్వీపర్లకు డిసెంబర్ జనవరి నెలలకు సంబం ధించిన 2 నెలల వేతనాలు పెండిం గ్లో ఉన్నాయని తెలి పారు. ప్రభు త్వం నుండి వేతనాలు వి డుదల ఐనప్పటికీ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రతిసారి ఆలస్యంగా కార్మికులకు వేతనాలు అంద జేస్తున్నారని తెలిపారు.ఇప్పటికీ కొన్ని మండలాల ఎంఈవోలు వర్క్ డన్ పంప లేదని, దీనివల్ల వేతనాల విడుదలకు మరింత ఆలస్యమవుతుందని అన్నా రు.పాఠశాలలకు నిధులు విడుదల చేసినా, అక్కడ మహిళా సంఘాల వల్ల కూడా ఆలస్యం అవుతుందని తెలిపా రు.ఇప్పటికే అదనపు పనిభారాలతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు ఇచ్చే అతి తక్కువ వేతనాలను సైతం నెలల తరబడి పెండింగ్ లో ఉంచడం సరైనది కాదన్నారు.తక్షణమే మండలాల ఎంఈ ఓ లను వర్క్ డౌన్ అందజేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, వేతనాలు నెల నెల సక్రమంగా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం పట్టణ అధ్యక్షులు రఘు, కార్మి కులు సంతోషమ్మ, మల్లమ్మ, శాంత మ్మ, జయమ్మ, మురళి, బాలరాజు, శ్రీని వా స్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మంత్రి సురేఖ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**గోకా వెంకటేష్ బిజెపి జిల్లా కార్యదర్శి**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 20 వ డివిజన్లో ఒక్క కార్యకర్త కూడా బిజెపి పార్టీని వదిలి పోలేదనీ వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శి గోకె వెంకటేష్ ఖండించారు.

ఇటీవల 20 వ డివిజన్ లో బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరినట్టు మంత్రి స్థానిక ఎమ్మెల్యే కొండ సురేఖ చేసిన ప్రకటన పూర్తి విరుద్ధమని 20 వ డివిజన్ లో ఒక్క కార్యకర్త కూడా బిజెపి పార్టీని వదిలి పోలేదన్నారు.

బిజెపి దేశం లో రాష్ట్రం లో ప్రజల్లో బలంగా ఉన్న విషయం తెలిసి నేరుగా ఎదుర్కోలేక వాళ్ల ఉనీకి లేదని తెలుసి పోతుందని ఇలాంటి అబద్ధపు ప్రచారం చేస్తున్నారనీ కాబట్టి ఇప్పటికైనా ఇలాంటి పనికిమాలిన ప్రకటనలు చేయొద్దనీ కాంగ్రెస్ పార్టీ కి హితవు పలికారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీ లో పరిశుభ్రత కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్**

**భూత్పూర్ కె.జి.బి.వి తనిఖీ**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా భూత్పూర్ మున్సిపాలిటీ పర్యటించి పరిశుభ్రత కార్యక్రమాలు పరిశీలించారు.

మున్సిపాలిటీలో పంచవటి హోటల్ ,కె.జి.బి.వి సందర్శించి చెత్త సేకరణ గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజుశ్రీ తడి,పొడి చెత్త వేరు చేయాలని, తెలిపారు. అనంతరం కె.జి.బి.వి ని సందర్శించారు విద్యార్థులకు పోషకాలతో కూడిన



నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా వంట శాలను పరిశీలించారు మధ్యాహ్నం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. అన్నం మెత్తగా ఉండడం గమనించి వంట శాల లో వండే కుక్ లకు వంట సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు పదవ తరగతి వెళ్ళారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా ఆరా తీశారు.

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఆందోళన చెందకుండా బాగా చదివి పరీక్షలు మంచిగా రాయాలని అన్నారు. ఏ సబ్జెక్టు లోనైనా విద్యార్థినులకు సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేయాలని ఉపాధ్యాయులను కోరారు.పరీక్షల్లో మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. రాష్ట్రీయ బాల్ స్వాస్థ్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం కలెక్టర్ గమనించారు కె.జి.బి.వి లో మొత్తం 270 మంది విద్యార్థిని లు ఉన్నారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. రోజు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తారని వైద్య శాఖ అధికారులను తెలుసుకున్నారు. రోజు 70 మందికి నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థిని లకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. విద్యార్థిని ల హిమోగ్లోబిన్ పరీక్ష లో వారి స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు.హిమోగ్లోబిన్ తగ్గితే బలహీనత,నీరసం వస్తుందని, హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వారు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

**పాఠశాల పరిశుభ్రత కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి శుభ్రత పనుల్లో**

# పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశుభ్రత--పరిశుద్ధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. కార్యక్రమానికి నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదాం రమేష్ లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా చీపురు పట్టి పాఠశాల ఆవరణలోని చెత్తను తొలగిస్తూ శుభ్రత పనులు చేశారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని అన్నారు.

పాఠశాల ఆవరణను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావాలని చెప్పారు.



పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది తరచుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని తెలిపారు.

అలాగే పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన కలెక్టర్, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిధుల ద్వారా ఈ కిచెన్ షెడ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడానికి అవసరమైన అనుమతులు అందించాలని డిఆర్డిఓకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ఈ కిచెన్ షెడ్ త్వరగా పూర్తి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు కౌన్సిలర్ నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైతే చూస్తూ ఊరుకోం

### గుంజుకొని పేదలకు పంచుతాం

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఉండబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణం పనులు



చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామివేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తుది విడుతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు, పశువైద్యాధికారి డాక్టర్ టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజుల స్వప్న, దేవేందర్, తమ్మనవేణి నర్సయ్య, మాతంగి అంజయ్య,జక్కని నవ్య,సతీష్.మల్లమ్మ,వీవోఏలు నగునూరి మంజుల, ఓరుగంటి శారదరెడ్డి, ఎండీ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

# మెగా రైతు మేళాకు క్షేత్ర స్థాయి సందర్శన

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం రాజేంద్రనగర్‌లో మార్చి 8,9 తేదీల్లో నిర్వహించిన మెగా రైతు మేళా కు క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా మహిళ రైతులు సోమవారం పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ మేళాను విశ్వవిద్యాలయం మొదటి ప్రధాన కార్యక్రమంగా చేపట్టింది. ఈ ప్రదర్శన ముఖ్యంగా 'రైతు సంక్షేమం' మరియు 'మహిళా సాధికారత' అనే ఇతివృత్తాలతో సాగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మహిళా సాధికారత రాష్ట్ర వ్యవసాయ రంగంలో 55% కంటే ఎక్కువగా ఉన్న మహిళా రైతులను బలోపేతం చేయడంపై ఈ మేళా ప్రత్యేక దృష్టి సారించింది. మహబూబ్ నగర్ మహిళా రైతుల సందర్శన మార్చి 9వ తేదీ సోమవారం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహిళా రైతులు క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఈ మేళాకు హాజరయ్యారు.



వ్యవసాయంలో డ్రోన్ల ద్వారా మందుల పిచికారీ, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఐఓటీ పరికరాల పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. సుస్థిర వ్యవసాయం రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించేలా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు.

ప్రదర్శన స్టాళ్లు దాదాపు 70-80 స్టాళ్ల ద్వారా ఆధునిక యంత్రాలు, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రదర్శించారు.

సాగులో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించుకోవడానికి శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులతో నేరుగా చర్చించే అవకాశం కల్పించారు. కేవలం వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ప్రత్యామ్నాయ లాభదాయక పంటల సాగుపై మార్గదర్శకత్వం చేశారు.

## ఎన్టీఆర్ నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సులోచన



**కాశిబుగ్గ , అక్షిత న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో ఆదివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సులోచన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు పూర్తిస్థాయిలో అమలైనప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ మహిళా అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## కోదాడలో వెస్టేజ్ స్టోర్ ప్రారంభం

### నాణ్యమైన ఉత్పత్తులతోనే ప్రజల ఆరోగ్యం

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి





**కోదాడ అక్షిత ప్రతినిధి:** ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులు కోదాడ ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కోమరబండ వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వెస్టేజ్ స్టోర్ ను డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్టోర్‌లోని వివిధ రకాల ఉత్పత్తులను పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయానికి సంబంధించిన నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు, నిత్యవసరాలు ఒకే చోట లభించడం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.పట్టణ ప్రజలకు నాణ్యమైన మరియు హెల్త్ కేర్ ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా ఈ స్టోర్ ఏర్పాటు చేశామని, గుండె ఆరోగ్యానికి తోడ్పడే కొలెస్ట్రాల్ రహిత వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు ఆడెపు కృష్ణవేణి, మల్లికార్జున్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే, డిఎస్పి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్వరి లను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆడెపు కృష్ణవేణి, మల్లికార్జున్, ఆడెపు సైదులు టీం సభ్యులు ,రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, పేర బోయినగోపి, పిడమర్తి గాంధీ, మామిడి గోపి,పూర్ణ, శ్రీనివాసరావు, మామిడి వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**ఎంజీఎం ఆసుపత్రిలో దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి**

**వరంగల్ కలెక్టర్ డా,సత్య శారద**



**వరంగల్, అక్షిత న్యూస్:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించారు.

ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఒకే సమస్యపై దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాలకు రావాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు. ఏదైనా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి ఉన్నట్లయితే దానికి గల కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అలాగే మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రిలో దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 113 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 46, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 21, ఇతర శాఖలకు చెందినవి 46 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని ఆదేశించారు.

రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో ఈ వారం ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండలాల తహసీల్దారులు హాజరైయ్యారని, దరఖాస్తుదారులు తహసీల్దార్లతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం కల్పించడం వల్ల సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ విధానాన్ని స్వాగతించారన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు,

## విశ్వ మహిళ బాపు బొమ్మ అవార్డు దక్కించుకున్న మంగమ్మ



**నడిగూడెం, అక్షిత న్యూస్:** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖ సహకారం తో దివ్యవాణి క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో దివ్య వాణి నేతృత్వంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని దాస్ల హోటల్ ఏర్పాటు చేసిన విశ్వ మహిళ బాపు బొమ్మ 2026 పురస్కారం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి మందుల మంగమ్మ ను వరించింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅధితిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆమె ను శాలువ, బాపు బొమ్మ మెమొంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదరికం లో పుట్టి మొక్కవోని దీక్షతో ఏక కాలంలో ఐదు ఉద్యోగాలు సాధించడం హర్షనీయం, ఎందరికో ఆదర్శం అన్నారు.అనంతరం దివ్యవాణి 5 వేల రూపాయలు కానుక అందించారు. ఈ కార్యక్రమం లో మెగాస్టార్ చెల్లలు, కృష్ణంరాజు, సతీమణి, టీవీ యాంకర్స్, ప్రముఖులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

**రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** పేద రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతి రెడ్డి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులలో కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే ఎప్రిల్ నెల చివరి వారంలో కరీంనగర్ లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల రణ భేరి పేర బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వానికి తమ శక్తి చాటి చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి రూ.2000 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన కోరారు. కార్పొరేషన్ పై ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్ నిధుల సాధన లక్ష్యంగా ఏప్రిల్ మాసంలో భారీ బహిరంగ సభకు సన్నద్ధం మవుతున్నట్లు తెలిపారు .

## నందుపల్లిలో ముమ్మర పారిశుద్ధ్యం పనులు: దేశపాగ నరసింహ

**నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ**





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామ పంచా యతీలో ప్రజల కనీస సౌకర్యాలైన పారిశుధ్యం, నీటి సరఫరా, విద్యుత్ దీపాల పనితీరు మెరుగు పరచడం ద్వారా వార్డుల వారీగా సమస్యలు పరిష్కరిం చేందుకు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించిందనీ నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపగా నరసింహ పేర్కొన్నారు. ఆదివారం ప్రజాపాలన ప్రతి ప్రణాళిక ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గ్రామ ఉపసర్పంచ్ ఎజాస్ గ్రామ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రకృతి పల్లెవనం, అదేవిధంగా రోడ్లు, వీధులు అనేక వాడల్లో పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. బడి గుడి పరిసరాల్లో కూడా ముమ్మర పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక చర్యలలో భాగంగా అన్ని వార్డులలో ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాల న-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల స్పెషల్ డ్రైవ్ చేప డుతుండగా, శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ప్రణాళిక అమలు చేస్తున్నట్లు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.

## తడి పొడి చెత్తను వేరు చేయాలి

**"పరిశుభ్ర పట్టణం -- ప్రగతికి బాట" అనే థీమ్‌తో ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన**



**జడ్చర్ల, అక్షిత న్యూస్:** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాలుగో రోజు కార్యక్రమాలను అధికారులు విభిన్న రీతుల్లో నిర్వహించారు.

"పరిశుభ్ర పట్టణం -- ప్రగతికి బాట" అనే థీమ్ తో ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ అధికారులు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం, తడి, పొడి చెత్తను వేరు చేయడం, అలాగే ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు ఎలా సద్వినియోగం చేసుకోవాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం కూడా నిర్వహించారు. పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారించారు. ఇళ్ల నుండి, వ్యాపార సంస్థల నుండి పాడైపోయిన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

అలాగే బోయలకుంట పార్కులో కంపోస్ట్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. పార్కులో రాలిన ఆకు వ్యర్థాలను సేకరించి వాటిని ప్రకృతి సిద్ధమైన ఎరువుగా మార్చే ప్రక్రియను చేపట్టారు. అనంతరం వార్డు నంబర్--24లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్లను పరిశుభ్రం చేయడం, చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను తొలగించడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, కుమ్మరి రాజు, ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.